# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు



WANTED విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745





సంపుటి : 01 | సంచిక : 130 | వరంగల్ | మంగళవారం, 03 ఫిబ్రవరి 2026 | పేజీలు : 02




ప్రజావాణి వినతుల సత్వరమే

## పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

**పాలకుర్తి వాణి, హనుమకొండ** : ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి అందిన వినతులను సత్వరమే పరిష్కరించేలా సంబంధిత శాఖల అధికారులకు హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశించారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి, జిల్లా రెవెన్యూ అధికారి వై.వి గణేష్ లతో కలిసి ప్రజల నుండి వినతులను స్వీకరించారు.ప్రజావాణిలో రెవెన్యూ, హౌసింగ్, విద్యుత్, పౌరసపరాలు, వైద్య ఆరోగ్యం, మహిళా శిశు సంక్షేమం తదితర శాఖలకు సంబంధించిన మొత్తం 91 విన్నతులు అందినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన ప్రతి దరఖాస్తును సంబంధిత శాఖలు సీరియస్ గా పరిగణించి పక్షం రోజుల్లో గా పరిష్కరించాలని, శాఖల వారీగా సమీక్ష నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అధికారి వైవి గణేష్ ను ఆదేశించారు.



2

బాధ్యతాయుతంగా

## పనిచేయాలి

- వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్



మట్టి పాలవుతున్న

# దొడ్డు బియ్యం

2

- పట్టించుకోని అధికారులు.. రేషన్ షాపులలో నిల్వలు
- జిల్లాలో 600 మెట్రిక్ టన్నుల నిల్వ బియ్యం
- ఏడాది దాటుతున్న పట్టించుకోని ప్రభుత్వం
- పురుగుల దొడ్డు బియ్యంతో సన్నబియ్యంకు ఇబ్బందులు
- ఆందోళన చెందుతున్న రేషన్ డీలర్లు

రాష్ట్రవ్యాప్తంగా రేషన్ షాపులలో నిల్వ ఉన్న దొడ్డు బియ్యం మట్టి పాలు అవుతున్నాయి. రాజుల సొమ్ము.. రాళ్లపాలవుతున్నట్టు రేషన్ షాపులు నిల్వ ఉన్న దొడ్డు బియ్యం ప్రభుత్వం తీసుకువెళ్లాక రేషన్ షాపులలోనే ఏడాదిపైగా నిల్వ ఉంటుంది. పురుగులు పట్టి, మట్టి పాలవుతున్నాయి. ప్రభుత్వ అధికారులకు ఎన్నిసార్లు సంఘం నాయకులు దొడ్డు బియ్యంను తీసుకువెళ్లాలని మొర పెట్టుకున్నప్పటికీ.. పట్టించుకోవడం లేదు. దీంతో రేషన్ షాపుల్లో ఉన్న సన్నబియానికి తోడు నిలువున్న దొడ్డు బియ్యం పురుగులు పట్టడం, మట్టి పాలవుతోంది. ప్రస్తుతం ఉన్న సన్నబియ్యం వాటితో పాడవుతున్నాయి.

పాలకుర్తి వాణి
epaper.palakurthivani.com
2
మన పల్లె.. మన ముచ్చట్లు | మంగళవారం, 03 ఫిబ్రవరి 2026

# మట్టి పాలవుతున్న దొడ్డు బియ్యం

- పట్టించుకోని అధికారులు.. రేషన్ షాపులలో నిల్వలు
- జిల్లాలో 600 మెట్రిక్ టన్నుల నిల్వ బియ్యం
- ఏడాది దాటుతున్న పట్టించుకోని ప్రభుత్వం
- పురుగుల దొడ్డు బియ్యంతో సన్నబియ్యంకు ఇబ్బందులు
- ఆందోళన చెందుతున్న రేషన్ డీలర్లు



**పాలకుర్తి వాణి, జనగామ ప్రత్యేక ప్రతినిధి :** రాష్ట్రవ్యాప్తంగా రేషన్ షాపులలో నిల్వ ఉన్న దొడ్డు బియ్యం మట్టి పాలు అవుతున్నాయి. రాజుల సొమ్ము.. రాళ్లపాలవుతున్నట్టు రేషన్ షాపులు నిల్వ ఉన్న దొడ్డు బియ్యం ప్రభుత్వం తీసుకువెళ్లాక రేషన్ షాపులలోనే ఏడాదిపైగా నిల్వ ఉంటుంది. పురుగులు పట్టి, మట్టి పాలవుతున్నాయి. ప్రభుత్వ అధికారులకు ఎన్నిసార్లు సంఘం నాయకులు దొడ్డు బియ్యంను తీసుకువెళ్లాలని మొర పెట్టుకున్నప్పటికీ.. పట్టించుకోవడం లేదు. దీంతో రేషన్ షాపుల్లో ఉన్న సన్నబియానికి తోడు నిలువున్న దొడ్డు బియ్యం పురుగులు పట్టడం, మట్టి పాలవుతోంది. ప్రస్తుతం ఉన్న సన్నబియ్యం వాటితో పాడవుతున్నాయి కూడా.

**అన్ని రేషన్ దుకాణాల్లో ఇదే పరిస్థితి**

జనగాం జిల్లాల్లో 335 రేషన్ షాపులు ఉన్నాయి. పేదలకు సన్నబియ్యం పంపిణీ చేసిన క్రమంలో 2025 లో జూన్, జూలై, ఆగస్టు మూడు నెలల బియ్యం ఒకేసారి పేదలకు పంపిణీ చేయగలరని అధికారుల ఆదేశాల మేరకు రేషన్ డీలర్లు పంపిణీ చేశారు. గతంలో ఉన్న దొడ్డుబియము షాపులో నిల్వ ఉండటంతో పురుగులు పడుతున్నాయని ఉన్న దొడ్డుబియమును తీసుకువెళ్తామని వాటిని భద్రపరచాలని చెప్పారు. కానీ అధికారులు ఏడాది దాటుతున్న కాలయాపనతో జరుపుతున్న వాటి గురించి పట్టించుకోవడం లేదు. జిల్లాలోని సుమారు 600 మెట్రిక్ టన్నుల దొడ్డుబియ్యం రేషన్ షాపుల్లో నిల్వ ఉన్నాయి. దాదాపు కోటి రూపాయలు పైగా విలువైన బియ్యం పాడైపోతుంటే ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. జనగాం జిల్లాల్లో 335 రేషన్ షాపులు ఉండగా గత జూన్ నుంచి రేషన్ కార్డుదారులకు ప్రభుత్వం సన్నబియ్యము అందిస్తుంది. అప్పటికే రేషన్ షాపుల్లో దొడ్డు బియ్యం నిల్వలు ఉన్నాయి. వాటికి టెండర్ వేసి తీసుకోవలసిన సర్కారు పట్టినట్టు వివరిస్తుంది. స్పష్టంగా నిలువున్న దొడ్డుబియ్యం పురుగులు పట్టి ముక్క వాసన మట్టి పాలవుతున్నాయి. రేషన్ షాపులకు ప్రతినెల వచ్చే సన్నబియ్యంతో రేషన్ షాపుల్లో స్థలం సరిపోక అవి కూడా పురుగులు పడుతున్నాయి. దొడ్డు బియ్యమును ప్రభుత్వం వెనుకకు తీసుకెళ్లాలని డీలర్లు ఉన్నతాధికారులను కోరినప్పటికీ ఫలితం లేకుండా పోయింది.

**తూర్పాలం పట్టిన బియ్యం**

నిల్వ వున్న దొడ్డు బియ్యం ప్రభుత్వం వెనుకకు తీసుకువెళ్లకపోవడంతో ఉన్న సన్నబియ్యానికి పురుగు పట్టడం పాడు కావడంతో లబ్ధిదారులు పంపిణీ సమయంలో డీలర్లతో ఘర్షణ దిగుతున్నారు. దొడ్డు బియ్యం తోడు సన్నబియ్యం రేషన్ షాప్ లో ఉండడంతో పురుగులు పట్టడం ముక్కిపోవడం జరుగుతుందని రేషన్ డీలర్లు ఆవేదన వ్యక్తం చేశారు. జనగాం జిల్లాలోని కొన్ని రేషన్ షాపుల్లో దొడ్డు బియ్యం పురుగు పట్టడంతో సన్నబియానికి ఖరాబ్ అవ్వటం, ముక్క వాసన రావడంతో ఆ డీలర్లు కూలీలను పెట్టి తూర్పున పట్టించారు. ఈ విషయాన్ని ఉన్నంత అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. నిల్వ ఉన్న దొడ్డిబియ్యం కనీసం లబ్ధిదారులకు పంపిణీ చేసే విధంగా అధికారులు ప్రభుత్వం దృష్టి పెడితే సమస్యకు పరిష్కారం ఉంటుంది.

**నిల్వ ఉన్న దొడ్డు బియ్యాన్ని తీసుకువెళ్లండి : రేషన్ డీలర్లు**

జిల్లాలో రేషన్ షాపులో నిలువున్న దొడ్డు బియ్యమును ఇప్పటికైనా అధికారులు చొరవ తీసుకొని వెనుక తీసుకువెళ్లే ప్రయత్నం చేయాలని డీలర్లు కోరుతున్నారు. దొడ్డు బియ్యం నిల్వ ఉండటంతో సన్నబియ్యం గోదాము నుంచి దిగుమతి చేసుకోవడానికి స్థలం లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. నిలువున దొడ్డిబియ్యం తో సన్న బియ్యం పాడవుతున్నాయని నెలలకొద్దీ రేషన్ షాపులో దొడ్డు బియ్యం నిల్వ ఉండడంతో ఎలుకలు పంది కొక్కులు బియ్యంను పాడు చేస్తున్నాయని మట్టి పాలవుతున్నాయని డీలర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై జిల్లా స్థాయి అధికారులను వివరణ కోరగా ఉన్నతాధికారులతో మాట్లాడి త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని సమాధానం ఇచ్చారు.



# కేసీఆర్‌ను కలిసిన పవన్ కుమార్ గౌడ్

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** నందిర్ నగర్ నివాసంలో సీట్ అధికారుల విచారణ అనంతరం తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావును టీఆర్ఎస్వి రాష్ట్ర నాయకుడు, పాలకుర్తి నియోజకవర్గం కోఆర్డినేటర్ పోశాల పవన్ కుమార్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వాదాలు తీసుకున్నారు. కెసిఆర్ మళ్ళీ సీఎం కావాలని అరుణాచల గిరి ప్రదక్షణ చెప్పులు లేకుండా చేసిన కార్యక్రమాన్ని తన మొబైల్ ఫోన్ లో కేసీఆర్ తిలకించారు.



# బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలి

- వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

**పాలకుర్తి వాణి, హనుమకొండ :** బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని పోలీస్ అధికారులకు వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్ సూచించారు. పోలీస్ కమిషనరేట్ లో వివిధ విభాగాల్లో అసిస్టెంట్ సబ్ ఇన్స్ స్పెక్టర్లుగా విధులు నిర్వహిస్తూ సివిల్ ఎస్సైలుగా పదోన్నతి పొందిన వేణుగోపాల్ రెడ్డి, రాజేందర్, పర్వీన్ లు సోమవారం సీపీని మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. అప్పగించిన పనులను సమర్ధవంతంగా పనిచేస్తూ బాధితులకు న్యాయం చేయాలని సీపీ పేర్కొన్నారు.

## వర్ధన్నపేట మున్సిపాలిటీలో ఎమ్మెల్యే ప్రచారం

**పాలకుర్తి వాణి, వర్ధన్నపేట :** వర్ధన్నపేట మున్సిపాలిటీ 8వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాలకుర్తి సారంగపాణి తరపున, స్థానిక వార్డు సభ్యులతో కలిసి ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలు విశ్వాసం వ్యక్తం చేస్తూ, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపిస్తామని హామీ ఇచ్చారు. వార్డు పరిధిలోని ప్రజలు ఎదుర్కొంటున్న చిన్న చిన్న సమస్యలను గుర్తించి పరిష్కరిస్తానని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు.

# చెన్నూర్‌లో గీత కార్మికుడి తీవ్ర గాయాలు



**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** పాలకుర్తి మండలంలోని చెన్నూరు గ్రామానికి చెందిన గీత కార్మికుడు మోలుగురి మల్లేష్ గౌడ్ వృత్తిలో భాగంగా తాడి చెట్టు ఎక్కి కల్లు తీస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు మోకుజారి క్రింద పడడంతో చాతి భాగం, వెన్నుపూసకు తీవ్ర గాయాలయ్యాయి. పరిస్థితి విషమంగా ఉండడంతో హుటాహుటిన ఆయనను వరంగల్ లోని ఎంజీఎం హాస్పిటల్ కి చికిత్స నిమిత్తం తరలించారు.గౌడ జన హక్కుల పోరాట సమితి (మోకుదెబ్బ) రాష్ట్ర కోఆర్డినేటర్ మోలుగురి యాకయ్య గౌడ్ బాధితున్ని బాధిత కుటుంబాన్ని పరామర్శించి, మనోధైర్యాన్ని కల్పించారు.

# జాతీయ కబడ్డీ పోటీలకు ఐపీఎస్ విద్యార్థి

**పాలకుర్తి వాణి, హనుమకొండ:** హసన్ పర్తి మండలం చింతగట్టు గ్రామ శివారులోని ఐపీఎస్ ప్రైమ్ స్కూల్‌లో ఏడవ తరగతి చదువుతున్న భూక్య నితిన్, చరణ్ కుమారుడు జాతీయ స్థాయి కబడ్డీ జట్టుకు ఎంపికయ్యాడు. ఇటీవల ఛత్తీస్ ఘడ్‌లో జరిగిన జాతీయ స్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొన్నాడు.ఈ సందర్భంగా స్కూల్ చైర్మన్ మొర్రి కుమార్ యాదవ్ ఆటల్లో సత్తా చాటుతున్న నితిన్ ను అభినందించారు. విద్యార్థులు చదువుల్లోనే కాకుండా ఆటల్లో కూడా ప్రతిభ చూపాలని, దానికి స్కూల్ సహాయ సహకారాలు ఎల్లవేళలా అందిస్తామని అన్నారు. చదువు, ఆటల్లో రాణించి స్కూల్ కీర్తి, తమ భవిష్యత్తుకు మార్గాలు వేసుకోవాలని మార్గదర్శనం చేశారు. జాతీయ స్థాయి



కబడ్డీ జట్టుకు ఎంపికైన నితిన్‌కు ఉపాధ్యాయుల బృందం శుభాకాంక్షలు తెలిపింది.

Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341